వైఎస్సార్ జలకళతో సిరుల పంట



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవీఆర్

• ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లు: వైఎస్సార్ జలకళ పథకం ద్వారా ఉచితంగా బోర్లు వేయించుకున్న రైతుల ఇంట సిరుల పంటలు పండాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గుంతకల్లు నియోజకవర్గంలో జలకళ పథకం ద్వారా బోర్లు వేయించుకున్న 45 మంది రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తోపాటు విద్యుత్ మోటార్, పైపులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రైతే రాజు అనే నినాదంతో ముందుకు సాగుతున్నారన్నారు. రైతు భరోసా, సబ్సిడీతో విత్తనాల పంపిణీ, ఆర్బీకేల ద్వారా మద్దతు ధరలకే కొనుగోలు తదితర పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇక రాయలసీమలో భూగర్భ జలాలు ఇంకిపోయి ఇబ్బందులు పడుతున్న తరుణంలో హంద్రీ–నీవా ద్వారా రైతులకు సాగునీరు అందిస్తున్నామన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలోనే దాదపు 300 మంది పైగా రైతులకు జలకళ ద్వారా బోర్లు వేయించామని, అందులో 45 మంది రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తోపాటు మోటర్, పైప్‌లను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. రైతులు మంచి దిగుబడులు సాధించి ఆర్థికంగా ఎదగడంతోపాటు పది మందికి ఉపాధి కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వైఎస్సార్ జలకళ పథకంతో ఏర్పాటు చేసుకున్న బోర్లల్లో సమృద్ధిగా నీళ్లు పడ్డాయని సంతోషం వ్యక్తం చేశారు. బోర్లు వేయడమే కాకుండా విద్యుత్ మోటార్లతో పాటు పైపులను ఉచితంగా అందజేసి తమకు అండగా నిలిచిన జగనన్న ప్రభుత్వానికి ఎల్లవేళలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.మాధవి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ బి.మోహన్, సచివాలయ మండల కన్వీనర్ గోవింద్‌నాయక్, నాయకులు పాటిల్ జయరామిరెడ్డి, నారాయణస్వామి, రైతులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే జగనన్న ధ్యేయం

• ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుధవారం చిన్న జలాలపురంలో ఉత్పాదక పెంపుదల నిధులతో రైతులకు స్ప్రింక్లర్లు, పైపులు, తైవాన్ స్ప్రేయర్లను డ్వామా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. శింగనమల చెరువును లోకలైజేషన్ చేయించారన్నారు. గతంలో నియోజకవర్గంలో నీటి కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారని, జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత వర్షాలు సకాలంలో పడి చెరువులు , కుంటలు నిండి పారుతున్నాయన్నారు. శింగనమల చెరువు నాలుగేళ్ల నుంచి చెరువు నీటితో కళకళలాడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నార్పలకు వచ్చిన సందర్భంగా సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోవడంతో వివిధ పనుల కోసం దాదాపు రూ.520 కోట్లు మంజూరు చేశారన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై జగనన్న ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. వాటర్ షెడ్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డ్వామా ఏపీడీ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడీతో 287 మంది రైతులకు వ్యవసాయ పరికరాలు అందిస్తున్నామన్నారు. వీటి కోసం దాదాపు రూ.95 లక్షలు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. ఆగ్రోస్ ఎండీ చంద్రబాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఈశ్వరయ్య, ఎంపీడీఓ నిర్మలాకుమారి, టెక్నికల్ ఆఫీసర్ వెంకటనారాయణ, సర్పంచ్ వెంకట్రాముడు, వాటర్ షెడ్ చైర్మన్ నగేష్, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్వీ నారాయణ, సభ్యులు మల్లికార్జునరెడ్డి, రామకృష్ణారెడ్డి , జేసీఎస్ మండల కన్వీనర్ రమణ, రైతులు పాల్గొన్నారు.



రైతులకు స్ప్రింకర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ఇగుడూరు వద్ద వ్యవసాయ కూలీలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

• తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాడిపత్రి మండలం బ్రాహ్మణపల్లె నుంచి ప్రజా సంక్షేమయాత్ర ప్రారంభించారు. రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఇగుడూరుకు యాత్ర చేరుకోవడంతో గ్రామస్తులు ఎమ్మెల్యేపై పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి ఆర్బీకేలు ఏర్పాటు చేసిందన్నారు. రైతులకు అనేక పథకాలు అమలు చేయడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతుల పక్షపాతిగా నిలిచారన్నారు. నవరత్నాల పేరుతో ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయన్నారు. గతంలో జేసీ సోదరులు కొందరు వ్యక్తుల ఇళ్ల వద్దకు వచ్చి వెళ్లేవారే తప్ప ఏనాడు ఓట్లు అడిగిన పాపాన పోలేదన్నారు. వారి ఎదుట ఖరీదైన దుస్తులు వేసుకున్నా ఓర్వలేని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన దెబ్బకు జేసీ ప్రభాకర్‌రెడ్డి మతిభ్రమించిందన్నారు. ఇటీవల తనకుమారుడు బర్త్ డేలో 75 ఏళ్ల వయసున్న జేసీ మహిళకార్యకర్తలతో డీజే పాటలకు స్టెప్పులేయడం అతడి మానసిక స్థితికి అద్దంపడుతుందన్నారు. యాత్ర గంగాదేవిపల్లికి చేరుకోగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు గజమాల వేసి స్వాగతం పలికారు. తర్వాత పులిప్రొద్దుటూరుకు చేరుకున్నారు. తాడిపత్రి జెడ్పీటీసీ రమణమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచం రామ్మోహన్‌రెడ్డి, మార్కండేయస్వామి ఆలయం అధ్యక్షుడు గడ్డం గణేష్, బొందలదిన్నె పురుషోత్తం, సర్పంచులు రాజేశ్వరి, హనుమంత రెడ్డి, ఎంపీటీసీలు ధనలక్ష్మి, గంగిరెడ్డి, నాయకులు శివారెడ్డి, బాలరాజు, రాజు, నాగేష్, నారాయణ స్వామి, వివేకానందరెడ్డి, లక్ష్మీనారాయణ ఉన్నారు.

క్లుప్తంగా

గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి



చంద్రశేఖర్

శింగనమల: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖర్(55) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం విధులు ముగించుకొని బుక్కరాయసముద్రం మండలం సిద్దరాంపురంలోని ఇంటికి వెళ్లారు. బుధవారం ఉదయం గుండెపోటు రావడంతో వెంటనే కుటుంబసభ్యులు 108లో అనంతపురంలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఎస్‌ఐ బాలకృష్ణయ్య, సిబ్బంది తదితరులు చంద్రశేఖర్ మృతదేహం వద్ద నివాళులర్పించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులున్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయించండి

గుత్తి: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయించాలని, లబ్ధిదారులకు అవసరమైన ఇంటి నిర్మాణ సామగ్రిని త్వరితగతిన ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం సచివాలయ అడ్మిన్లు, వీఆర్‌ఓలు, వెల్ఫేర్ సెక్రటరీలు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆయనపట్టణంలోని 10,11వ వార్డు సచివాలయాలను తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు, వార్డు వలంటీర్ల రికార్డులను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సమయ పాలన పాటించాలని ఆయన సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు.

సాఫీగా మండల మీట్



మాట్లాడుతున్న ఎంపీపీ మురళీమోహన్‌రెడ్డి

పామిడి: మండలపరిషత్ సభా భవనంలో ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్ ఆధ్వర్యంలో ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం మండల మీట్ సాఫీగా సాగింది. అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లడుతూ సంక్షేమ పథకాలు అన్నివర్గాలకు అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలన్నారు. జెడ్పీటీసీ ఎల్ శోభారాణి, ఈఓఆర్డీ బీవీ శశికళ, ఏఈ మధుసూదన్, ఏఓ డీ లీనా వసుంధర పాల్గొన్నారు.

ఎన్‌ఓసీ ఇప్పించాలని వినతి

గుంతకల్లు రూరల్: అభివృద్ధి పనులకు ఎన్‌ఓసీ(నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) ఇప్పించాలని ముస్లిం నాయకులు బుధవారం ఆర్డీవో రవీంద్రకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వైవీఆర్ ఆదేశాల మేరకు ముస్లి శ్మశాన వాటికకు ఎస్ఎస్ ట్యాంకు సమీపంలో 2 ఎకరాల స్థలం కేటాయించారన్నారు. శ్మశాన వాటికలో అభివృద్ధి పనులకు రూ.50 లక్షలు, జామియా మసీదు ఫంక్షన్ హాల్‌కు రూ.10 లక్షలు, మోమినాబాద్ మసీదు కోసం రూ.10 లక్షలు ఎమ్మెల్యే మంజూరు చేశారన్నారు. పనులకు సంబంధించి తహసీల్దార్ నుంచి ఎన్‌ఓసీతో పాటు, ఇంజెక్షన్ ఆర్డర్‌ను ఇప్పించాలని కోరారు. జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ ప్రెసిడెంట్ అహ్మద్ బాషా, కౌన్సిలర్లు ఇబ్రహీం బాషా, చాంద్‌బాషా, కోఆప్షన్ మెంబర్ నూర్ నిజామీ, వార్డు ఇన్‌చార్జ్‌లు మస్తాన్, యూనుస్, రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకుడు ఖలీల్, ఈద్గా షాదిఖానా చైర్మన్ మౌలా, సచివాలయ కన్వీనర్లు అక్రమ్, షాబుద్దీన్, నూర్ బాషా పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

• ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లు: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం గొల్లలదొడ్డి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సర్పంచ్ నారాయణ స్వామి, ఎంపీటీసీ పరశురాములు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లుగా ప్రభుత్వం ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అర్హత ఉంటే చాలు పార్టీలు, కులాలు చూడకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలు పుల్లమ్మకు రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.మాధవీ, మాజీ సర్పంచ్ దేవేంద్రనాయుడు, నాయకులు యుగంధర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అనంతయ్య, ఈశ్వరయ్య, వెంకటేష్, కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ గోవింద్‌నాయక్, మండల కో ఆప్షన్ సభ్యుడు సిపాయిబాషా, నాగిరెడ్డి, నరసప్ప, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా జగనన్న పాలన

• ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



సూరేపల్లిలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పుట్లూరు: జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుభిక్షమైన పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుధవారం సూరేపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి రాష్ట్రంలో నవశకానికి నాంది పలికారన్నారు. దాదాపు 2.30 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లాల్సిన పని లేకుండా గ్రామాల్లోనే అన్ని ప్రభుత్వ సేవలను అందించేలా వ్యవస్థను పటిష్టపరిచారన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే జగనన్న ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. గ్రామ వార్డు సచివాలయాలు ప్రజలకు ఎంతో చేరువయ్యాయని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో సంక్షమే లబ్ధిని వివరిస్తూ బ్రోచర్ల అందజేశారు. ప్రతి గడపకూ వెళ్లి ఆప్యాయంగా పలకరించడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎంపీపీ భూమిరెడ్డి రాఘవ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మూలి వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ రాజేశ్వరి, ఎంపీటీసీ రమీజా, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగభూషణం, మాజీ సర్పంచ్ రసూల్, మడుగుపల్లి నాగేశ్వర్‌రెడ్డి, కంచం శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న సంస్థ కార్యదర్శి రమ

గుత్తి: పట్టణంలోని గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. శిబిరంలో విద్యార్థులకు నేర్పుతున్న అంశాలపై ఆరా తీశారు. గ్రంథాలయంలోని అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రామాంజనేయులు, సిబ్బంది, రిపోర్స్ పర్సన్లు, పాఠకులు పాల్గొన్నారు.

డెంగీపై జాగ్రత్తలు తీసుకోండి

యల్లనూరు: డెంగీ రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కీర్తన, సాయి నాగశ్రీ ప్రజలకు సూచించారు. బుధవారం పీహెచ్‌సీలో డెంగీ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం



పడమర గేరిలో మహిళలతో సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి టౌన్: జగనన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 3వ వార్డు పరిధిలోని బండమసీద్ వీధి, చిన్నబజార్, నజీరుద్దీన్ వీధుల్లో బుధవారం సాయంత్రం జనచైతన్య యాత్ర కార్యక్రమం జరిగింది. వార్డు నాయకులు రియాజ్, షబీర్, షావల్లి, జాకీర్ పలువురు నాయకులు, కార్యకర్తలతో కలసి కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. సంక్షేమ లబ్ధిని తెలియజేయడంతోపాటు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగులను కోరారు. కార్యక్రమంలో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచెం రాంమోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు చిన్న నాగిరెడ్డి, సూరి, మాజీ కౌన్సిలర్ సాయి, నాయకులు జావీద్, బాబా, సుబ్బారెడ్డి, రామకృష్ణ, లక్ష్మీరంగయ్య, ప్రసాద్, ఆర్ఎంపీ రామకృష్ణ, మనోజ్ కాశీ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

యాత్రకు పద్మశాలీయ సంఘం మద్దతు

తాడిపత్రి టౌన్: తాడిపత్రి మండలంలోఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమయాత్రకు బుధవారం పద్మశాలీయ సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఇగుడూరులో ఎమ్మెల్యేతో కలిసి నడిచారు. కార్యక్రమంలో పద్మశాలీయ సంఘం అధ్యక్షుడు గడ్డం గణేష్, వైస్ ప్రెసిడెంట్ చెన్నా రంగ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ గడ్డం పరమేష్, కమిటీ సభ్యులు వెంకటేష్, జింకా శంకరయ్య, విజయ్‌కుమార్, సుబ్బు, జానపాటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా సంక్షేమ యాత్ర

తాడిపత్రి టౌన్: గంగాదేవిపల్లి, పులిప్రొద్దుటూరు, చుక్కలూరు, కావేటి సముద్రం గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజా సంక్షేమ యాత్ర చేపట్టనున్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

నేడు నీటి సరఫరా బంద్

తాడిపత్రి టౌన్: మున్సిపాలిటీకి నీటి సరఫరా చేస్తున్న గండికోట రిజర్వాయర్ వద్ద పైపు మరమ్మతుల కారణంగా గురువారం పట్టణంలో నీటి సరఫరా బంద్ కానుంది. పట్టణ ప్రజలకు సహకరించాలని మున్సిపల్ ఏఈ తేజ తెలిపారు.

ఉచిత ఖత్నా

పామిడి: స్థానిక షాదీఖాలో బుధవారం ఫ్రెండ్స్ నవ జవాన్ కమిటీ ఆధ్వర్యంలో 50 మంది పేద పిల్లలకు ఉచిత ఖత్నా నిర్వహించారు. చిన్నారుల కుటుంబాలకు గోధుమపిండి, చక్కెర, కొబ్బరి, రెడ్ క్లాత్, మందులు ఉచితంగా అందజేశారు. కమిటీ సభ్యులు స్టూడియో ఖాజా, రోషన్‌జమీర్, హుసేన్, సల్మాన్, ఇంతియాజ్, జబీవుల్లా, మన్సూర్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

తాడిపత్రి అర్బన్: అతి వేగంగా వెళుతున్న లారీ టైర్ పేలి అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో ప్రమాదం తప్పింది. వివరాలు.. పట్టణంలోని ప్రధాన రహదారి సీబీరోడ్డులో అనంతపురం వైపు నుంచి వైఎస్సార్ జిల్లా వైపు అతి పెద్ద భారీ వాహనం లోడుతో వేగంగా వెళుతోంది. స్థానిక మార్కండేయస్వామి ఆలయం వద్దకు రాగానే ముందు టైరు పేలిపోవడంతో వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. ఆ ఘటనలో డివైడర్ ధ్వంసమైంది. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. గతంలో భారీ వాహనాలను రాత్రి వేళల్లో మాత్రమే అనుమతిచ్చేవారు. పట్టపగలే ప్రధాన రహదారిపై భారీ వాహనం రావడంతో విమర్శలు వ్యక్తమయ్యాయి.

విత్తన వేరుశనగ సరఫరా

శింగనమల: మండలంలోని ఆర్బీకేలకు విత్తన వేరుశనగ కాయలను సరఫరా చేస్తున్నట్లు ఏఓ చిన్నమ్మ తెలిపారు. బుధవారం శింగనమల ఆర్బీకేకీ వచ్చిన వేరుశనగ విత్తన కాయల నాణ్యతను పరిశీలించారు. ఏఓ చిన్నమ్మ మాట్లాడుతూ వేరుశనగ విత్తన కాయలు కావల్సిన రైతులు తమ పేర్లను రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు. శింగనమల, చక్రాయపేట రైతులకు 50 క్వింటాళ్ల వచ్చినట్లు తెలిపారు. జనుము, పిల్లి పెసర విత్తనాలు వచ్చాయని రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఏఈఓ అక్కమ్మ పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్య



చంద్రశేఖర్‌రెడ్డి (ఫైల్)

యాడికి: యాడికి కొట్టాలపల్లెలో బుధవారం ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్‌ఐ గురుప్రసాద్ రెడ్డి వివరాల మేరకు.. గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి(41), చంద్రకళ దంపతులకు హారిక, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తనకున్న ఐదెకరాల్లో పంటలు సాగు చేసేవాడు. గతేడాది పొలంలో పూలతోట పెట్టడంతో సరిగ్గా దిగుబడి లేక గిట్టుబాటు ధర లేక దాదాపు రూ.5 లక్షల దాకా అప్పులయ్యాయి. ఈక్రమంలో అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురై పొలంలోనే పురుగుల మందు తాగాడు. గమనించిన భార్య తోటి రైతులతో కలిసి ఆయన్ను తాడిపత్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

గుత్తి రూరల్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ చిత్రా శ్రీనివాసులు, ప్రత్యేక అధికారి నారాయణనాయక్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బాల్య వివాహాల నిరోధక కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలతో అనేక అనర్థాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే మండల స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. బాలికలు ఏవిధమైన సమస్యలు ఎదుర్కొంటున్నా 1098 లేదా 100కు డయల్ చేసి సమాచారం ఇచ్చేలా గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు కీలక భూమిక పోషించాలని వారు సూచించారు. ఐసీడీఎస్ సీడీపీఓ నాగమణి, సూపర్‌వైజర్లు నాగేశ్వరి, ప్రియాంక, చైల్డ్‌లైన్ కో–ఆర్డినేటర్ బాలాజీ, టీం సభ్యురాలు రామలక్ష్మి, ఎంఈఓ రవినాయక్, ఈఓఆర్డీ శివాజీరెడ్డి, ఏఎస్‌ఐ రామచంద్రారెడ్డి, వైద్యాధికారి దేవేంద్ర పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడండి



మాట్లాడుతున్న జేసీ ఖేతన్‌గార్గ్

గుంతకల్లు రూరల్: గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్వార్ట్జ్(మైనింగ్) తవ్వకాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఖేతన్‌గార్గ్ కంపెనీ ప్రతినిధులకు సూచించారు. పాతకొత్తచెరువులో సర్వేనంబర్ 40లో 18.266 హెక్టార్ల విస్తీర్ణంలో క్వార్ట్జ్ తవ్వకాల కోసం కృష్ణసాయి కంపెనీ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది. బుధవారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో మౌలిక వసతులు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జేసీ కంపెనీ ప్రతినిధులకు సూచించారు. తవ్వకాలకు వెళ్లే వాహనాల కోసం ప్రత్యేక రహదారిని ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ శంకర్రావు, ఎంపీపీ బీవీ మాధవి, సర్పంచ్ మల్లికార్జున, ఎంపీటీసీ వెంకటరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన అందిస్తాం



మాట్లాడుతున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం: మండలంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిని స్ఫూర్తిగా తీసుకుని అవినీతిరహిత పాలన అందిస్తామని ఎంపీపీ సునీత పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీపీ విలేకరులతో మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఉపాధి హామీ పథకంలో అవినీతి లేకుండా పారదర్శకంగా అధికారులు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే సలహాలు, సూచనలతో మండలాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగుతామన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

పుట్లూరు: మండలంలోని చింతకుంట, కందికాపుల గ్రామాల్లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ యోగానందరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి హాజరవుతారని, అధికారులు పాల్గొనాలని కోరారు.

నేడు సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాల ప్రారంభం

పుట్లూరు మండలం కందికాపుల, కోమటికుంట్ల, తక్కళ్లపల్లిలో గురువారం గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలను ప్రారంభించనున్నట్లు ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణుల పాల్గొనాలని కోరారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

తాడిపత్రి టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం 10:30 గంటలకు కౌన్సిల్ సమావేశం జరగనున్నట్లు మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ శేషన్న తెలిపారు. అధికారులుహాజరుకావాలని కోరారు.

నేడు ఇళ్ల పట్టాల పంపిణీ

పామిడి: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేయనున్నారు. లబ్ధిదారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

పేర్లు నమోదు చేసుకోండి

యల్లనూరు: మండలంలోని రైతులు వేరుశనగ విత్తనాల కోసం ఆర్బీకేల్లో పేర్లు నమోదు చేయించుకోవాలని ఏఓ రామకృష్ణుడు తెలిపారు. కే6 రకం 30 కేజీల ప్యాకెట్ ధర రూ.2,790 కాగా రైతు రూ.1,674 చెల్లించాలన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా రేపు

గార్లదిన్నె: అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహిస్తున్నట్లు వీహెచ్‌పీఎస్, డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లన్న బుధవారం తెలిపారు. కార్యక్రమానికి వీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ హాజరవుతారన్నారు. సమితి జిల్లా కార్యదర్శి రంగనాథ్, మండల అధ్యక్షుడు నాగభూషణం పాల్గొన్నారు.

వరిగడ్డి దగ్ధం

పెద్దవడుగూరు: మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో వరిగడ్డి దగ్ధమైంది. వివరాలు.. ముప్పాలగుత్తికి చెందిన రైతు గంగాధర్ పెద్దవడుగూరులో పశుగ్రాసం రూ.30 వేలకు కొనుగోలు చేశాడు. ట్రాక్టర్‌లో గడ్డి తరలిస్తుండగా విద్యుత్ తీగలకు తగిలి షార్ట్ సర్క్యూట్ జరిగి గడ్డి కాలిపోయింది.

రాతిదూలం లాగుడు పోటీలు

పెద్దవడుగూరు: ఆవులాంపల్లెలో బుధవారం రాష్ట్రస్థాయి రాతి దూలం లాగుడు పోటీలు జరిగాయి. గుంటూరు జిల్లా వృషభాలు ప్రథమ స్థానంలో నిలవడంతో నిర్వాహకులు రూ.1.2 లక్షల నగదు, గోమాతను అందజేశారు. రంగారెడ్డి జిల్లా వైసీఆర్ వృషభాలు ద్వితీయ, నంద్యాల జిల్లాకు చెందిన పందికోన సుందరప్ప, పులి చిన్న ఓబుళరెడ్డి వృషభాలు తృతీయ, నంద్యాల జిల్లా కొత్తకోట డాక్టర్ గురునాథ్ వృషభాలు నాలుగో స్థానంలో నిలిచాయి. వీరితోపాటు 5 జతల వృషభాల యజమానులకు బహుమతులను ప్రదానం చేసినట్లు నిర్వాహకుడు నారాయణ రెడ్డి తెలిపారు. తాడిపత్రి డీఎస్పీ గంగయ్య హాజరయ్యారు.